ప్రకాశం జిల్లా తేది:07.03.2024

త్రిపురాంతకం పోలీస్ స్టేషన్ను ఆకస్మిక తనిఖీ చేసిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ పి. పరమేశ్వర రెడ్డి ఐపియస్ గారు

త్రిపురాంతకంలోని శ్రీ త్రిపురాంతకేశ్వరస్వామి దేవస్థానము, శ్రీమత్ బాలా త్రిపుర సుందరి అమ్మవారి దేవస్థానములు వద్ద భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ గారు

త్రిపురాంతకం పోలీస్ స్టేషన్ ను గురువారం జిల్లా ఎస్పీ గారు ఆకస్మికంగా సందర్శించి, తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా స్టేషన్ పరిసరాలను, విధుల్లో ఉన్న సిబ్బంది పనితీరు, డ్యూటీల కేటాయింపు, రిసెప్షన్ కౌంటర్ నిర్వహణ, ఫిర్యాదుల స్వీకరణ విధానం మరియు తదితర అంశాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలు పరిరక్షణ, నేర నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై, ఇతర ప్రాధాన్యత గల విషయాలపై ఆరా తీసి పలు సూచనలు చేసారు. స్టేషన్లో పెండింగ్ కేసులపై దృష్టి సారించి త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని, దొంగతనాల కట్టడి, రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. పోలీసు స్టేషన్ కు ఫిర్యాదు చేయుటకు వచ్చే ఫిర్యాదుదారులు పట్ల మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి యొక్క సమస్య తెలుసుకొని వెంటనే విచారణ చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఎస్పీ గారు సూచించారు.

అనంతరం త్రిపురాంతకంలోని శ్రీ త్రిపురాంతకేశ్వరస్వామి దేవస్థానము, శ్రీమత్ బాలా త్రిపుర సుందరి అమ్మవారి దేవస్థానములలో 08.03.2024 న మహాశివరాత్రి మహోత్సవములు మరియు 10.03.2024న రథోత్సవం సందర్బంగా జిల్లా ఎస్పీ గారు అక్కడి భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించినారు. ఆలయ పరిసరాలు, ప్రవేశ మార్గములు, క్యూలైన్లను భద్రతా మరియు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. దేవాలయం, రథం వద్ద భద్రత ఏర్పాట్లను సమీక్షించారు. దర్శనానికి విచ్చేసే భక్తులకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయాల వద్ద పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాట్లు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్బంగా ఎస్పీ గారు మాట్లాడుతూ త్రిపురాంతకంలో శివరాత్రి ఉత్సవాలు మరియు రథోత్సవాలు జరుగుతున్నాయని, పండుగ ఉత్సవాలు, ఊరేగింపులు ప్రశాంతంగా నిర్వహించేందుకు 150 సిబ్బందితో పటిష్ఠమైన భద్రతా చర్యలు తీసుకున్నామని, పూర్తి స్థాయి బందోబస్తుతో అప్రమత్తంగా ఉంటూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు.జిల్లా ఎస్పీ గారు ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీ గారి వెంట దర్శి డిఎస్పీ అశోక్ వర్ధన్, సిఐ సుబ్బారావు, యస్ ఐ సాంబ శివయ్య మరియు సిబ్బంది ఉన్నారు.




TRIPURA





